జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






2 లో..

సీఎం చేతుల మీదుగా డి.ఎస్.పి నియామక పత్రం



2 లో..

## ఎస్.ఐ ని సస్పెండ్ చేసి విచారణ జరపాలి

ఎస్సీ ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

# బిఆర్ఎస్, బిజెపిలు బురద రాజకీయాలు మానుకోవాలి...!

**అన్ని పక్షాల ఆమోదంతోనే బి సి రిజర్వేషన్లు**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

వరదలు పోటెత్తుతున్న ఆపత్కాలంలో బిఆర్ఎస్, బిజెపి లు బురద రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఆదివారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి మాట్లాడుతూ పదేళ్లపాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఎలాంటి అవగాహన లేకుండా జాగ్రత్తలు పాటించకుండా మూసీగేట్లు ఎత్తామని ప్రభుత్వంపై అబాండం వేయటం ఆయన విజ్ఞతకు, అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ప్రవాహం పోటెత్తిన సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలను తరలించిన తర్వాతనే గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. ఊహించని వరదతో ఆర్టీసీ బస్టాండ్ నీటి ప్రవాహంలో మునిగినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన నివారణ ...మిగతా 2లో

## శేపూరి రవీందర్‌ని పరామర్శించిన జగదీష్ రెడ్డి

**చిట్యాల సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మాజీ జెడ్పిటిసి చేపూరి రవీందర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స చేసుకొని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం రవీందర్ ఇంటికి వచ్చి పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, గోపగోని వెంకటనారాయణ గౌడ్, చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మందడి జనార్దన్ రెడ్డి, రామగిరి జనార్దన్ రావు గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**
**జలాశయం నీటిమట్టం 585.80 అడుగులు**
**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 5,88,580 క్యూసెక్కులు**

2 లో..



## ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు

7 లో..



మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి , నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

# సీఎం చేతుల మీదుగా డి.ఎస్.పి నియామక పత్రం

**హాలియా,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి)**

మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో 30 వ ర్యాంక్ సాధించి డిఎస్పీగా ఎంపికయ్యాడని వారి తల్లి తండ్రులు బుసిరెడ్డి రవీందర్ రెడ్డి గీత తెలిపారు.ఈ సందర్భంగా తండ్రి మాట్లాడుతూ డిఎస్పీగా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు గౌతమ్ మోడల్ స్కూల్ ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు శ్రీ చైతన్య స్కూల్ 98 శాతం ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కాలేజ్ 99 శాతం హైదరాబాదులో బీటెక్ ఎన్ ఐ టి 88 శాతం మార్కులు సాధించి సూరత్ (గుజరాత్) లో పూర్తి చేసాడని తెలిపారు.2020 బీటెక్ పూర్తి చేసి ఒక సంవత్సరం ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకుంటూ ప్రిపేర్ అయ్యి డీఎస్పీగా ఎన్నిక కావడం శనివారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందు కున్నాడని తెలిపారు.వీరి తండ్రి బుసిరెడ్డి రవీందర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాచకొండ బాధ్యతలు నిర్వహి స్తున్నారు.డీఎస్పీగా ఎన్నికవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ,గ్రామవాసులు, బంధువులు,స్నేహితులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# ఉప్పొంగి ప్రవహిస్తున్న కృష్ణమ్మ

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 585.80 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 5,88,580 క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

నాగార్జున సాగర్ జలాజయానికి ఉరకలేస్తున్న కృష్ణమ్మ ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ఉధృతంగా కృష్ణమ్మ ప్రవహిస్తున్నది ఆదివారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5,88,580,క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి



5,45,884,క్యూసె క్కుల నీరు,విడుదల చేస్తున్నారు,ఇందులో 2 గేట్లు 20 అడుగులు,24,గేట్లు15 అడుగుల ఎత్తు విడుదల చేశారు, జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం585.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 299.7430,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8,529 ,క్యూసెక్కులు,ఎడమ కాల్వ నీటి విడుదలను నిలిపివేశారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,967,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 12,00,క్యూసెక్కులు,నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 5,88,580,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.



# బిఆర్ఎస్, బిజెపి లు బురద రాజకీయాలు మానుకోవాలి...!

**అన్ని పక్షాల ఆమోదం తోనే బి సి రిజర్వేషన్లు**

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు చేపట్టామని, పరిస్థితినిచక్కదిద్దామన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయంగా బస్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. క్లౌడ్ బరస్టులు జరుగుతూ కనివిని ఎరుగని వరద ప్రవాహం వస్తున్న ఆపత్కాలంలో తప్పుడు ప్రకటనలతో ప్రజలను



ఆందోళనకు గురి చేయటం పద్ధతి కాదన్నారు. ఆపత్కాలంలో రాజకీయాలు మానుకొని ప్రజల క్షేమం కోసం ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లపై మాట్లాడుతూ ఎవరికెంతో వారికి అంత రాహుల్ గాంధీ నినాదంతో అన్ని పక్షాల ఆమోదంతో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. 42 శాతంబిసి రిజర్వేషన్లకు అన్ని పక్షాల





మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఇందులో ఏ ఒక్కరికి ప్రయోజనం లేదన్నారు. దీనివలన గతంలో రిజర్వేషన్ల లబ్ది పొందిన ఎస్సీ ఎస్టీ లకు ఇలాంటి ఇబ్బంది లేదన్నారు. దీనిపై కొందరు కేసులు వేసినప్పటికీ, కోర్టుల తమకు గౌరవం ఉందని, తీర్పును స్వాగతిస్తామన్నారు. కోర్టు నిర్ణయాన్ని అనుసరించి ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ను తనకి చేశారు. ఈ సందర్భంగా సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ సరైన సౌకర్యాలు లేక శిథిలావస్థకు చేరిందని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆయన దృష్టికి తీసుకుపోవడంతో, వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మెహబూబ్ అలీ,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, బెజ్జం సాయి, ధనవత్ సిద్దు, తలకొప్పుల సైదులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ ని సస్పెండ్ చేసి విచారణ జరపాలి

**ఎస్పీ ని ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**బాధితుడు సాయి సిద్ధు నుండి వివరాలు సేకరణ**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

గిరిజన యువకుడు సాయి సిద్దును పోలీస్ స్టేషన్లో విచక్షణారహితంగా కొట్టిన చిత్రహింసలకు పాల్పడిన వాడపల్లి ఎస్.ఐ.శ్రీకాంత్ రెడ్డిని సస్పెండ్ చేసి, విచారణ చేపట్టాలని నల్గొండ



జిల్లా ఎస్పిని ఆదేశించారు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.దామరచర్ల మండలం కొత్తపేట తండా కు చెందిన గిరిజన యువకుడు ధనావత్ సాయి సిద్దును ఆదివారం కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, దామరచర్ల తహసిల్దార్ జవహర్లాల్ ల సమక్షంలో సంఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన వివరాలను బాధిత కుటుంబం చైర్మన్ కు వివరించారు. పోలీస్ స్టేషను కు తీసుకెళ్ళి కులం పేరుతో దూషిస్తూ చీకటిగదిలో ఎస్.ఐ తో పాటు మరో ముగ్గురు కానిస్టేబుళ్ళు చిత్రహింసలకు గురి చేసారని కన్నీటి పర్యంతమయ్యారు. ఇందుకు స్పందించిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ అమాయకులపై దౌర్జన్యం చేయటం పోలీసులకు తగదన్నారు. ఈ ఘటనకు బాధ్యుడైన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ని సస్పెండ్ చేసి,ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎస్పీ ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని అదుకునేవిధంగా జిల్లా ఇన్ చార్జి మంత్రి,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దృష్టి కి తీసుకవెళ్ళుతానన్నా రు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాము,బాబు నాయక్,జిల్లా శంకర్, న్యాయవాది రవినాయక్, దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్, న్యాయవాది ఎద్దు దివాకర్ తదితరులు పాల్గొన్నారు. మానవ హక్కుల వేదిక బృందం బాధితుడిని కలిసి సంఘటన వివరాలుతెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, నాయకులు రోహిత్, హరికృష్ణ,దిలిప్ ,గురవయ్య, టిఆర్జిఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్, ప్రకాష్ నాయక్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.



# నవ్వుల జల్లు వేణుమాధవ్ జయంతి వేడుకలు

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

కోదాడలోని "తెర" సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వులరేడు, సినీ హాస్యనటులు, నంది అవార్డు గ్రహీత వేణుమాధవ్ జయంతి వేడుకలను "తెర" కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. "తెర" సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తన చేష్టల ద్వారా, హావభావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ రంజింపజేశారు. రంగస్థలంపై, అలాగే సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. తన మిమిక్రీ కళ చేత రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల ప్రదర్శనలు ఇచ్చి కళాప్రియుల చేత శభాష్ అనిపించుకున్నారు. ముఖ్యంగా సింహాద్రి, లక్ష్మి, దిల్, ఛత్రపతి, తొలిప్రేమ, లాహిరి లాహిరి లాహిరిలో, సింహ లాంటి సినిమాలో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ నటన ద్వారా సజీవంగా ఎప్పటికీ ఉంటారు. "తెర" సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులు పార సీతయ్య మాట్లాడుతూ... వేణుమాధవ్ కోదాడలో అందరివాడుగా కలిసి ఉండే వారని, సినిమా రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ కోదాడని మరచిపోలేదని, రాష్ట్రంలో వరదలు వచ్చినప్పుడు కోదాడలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి అందించామని, కార్గిల్ అమరుల కోసం నిధి సేకరించారని, కోదాడలో పచ్చదనం, పరిశుభ్రత, హరితహారం లాంటి సాంఘిక సేవా కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యపరిచారని, ఎంత అలసిపోయినప్పటికీ వేణుమాధవ్ హాస్య సన్నివేశాలు చూస్తే ఊరట కలుగుతుందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పాలూరి సత్యనారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లపాటి వీరారెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షేక్ యాకూబ్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, బుడిగం నరేష్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరుప్, మచ్చ ఉపేందర్,కందిబండ ఉపేందర్ రావు, ప్రభాకర్ రావు,సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.





# 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో 1998-2000 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సిఇసి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆది వారం స్థానిక కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు .25 ఏళ్ల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు .చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి అధ్యాపకులను ఘనంగా సన్మానించుకుని ఆనందంగా గడిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, విద్యార్థులు కొట్టే సైదులు , ఇర్ల భూపతి రెడ్డి ,ప్రదీప్ ,వీరభద్రం, శ్రీహరి ,కళ్యాణ్ చక్రవర్తి ,సురేందర్ రెడ్డి , వాసవి,తదితరులు ఉన్నారు.

# పండుగ వేళ మాంస ప్రియులకు ఝలక్

## 2 న మద్యం మాంసం దుకాణాలు బంద్

## హాలియా మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు

**హాలియా,సెప్టెంబర్28(ప్రజా జ్యోతి) :**



పండుగ ఏదైనా తెలంగాణలో అనేకమంది మద్యం మాంసం ముట్టని అలవాటు ఉండదు.కానీ... ఈసారి దసరా పండుగ రోజు మద్యం మాంసం లభించే పరిస్థితి కనబడట్లేదు. ఎందుకంటే అక్టోబర్ 2న విజయదశమితో పాటు గాంధీ జయంతి కూడా వచ్చింది.గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో మద్యం మాంసం అమ్మకాలు నిషేధం ఉంది.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి మాట్లాడుతూ పండుగ రోజు మద్యం మాంసం బంద్ చేయాలని దుకాణా దారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపా రు. తమ ఆదేశాలు ధిక్కరించి అమ్మకాలు జరిపినట్లయితే 2019 యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వేణుగోపాల స్వామి రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రిక

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)బీ విజయదశమి(దసరా) రోజున చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ ఐత రాజు యాదయ్య నూతనంగా నిర్మించిన హోటల్ మరియు వై ఎల్ లాడ్జ్, కన్వర్షన్ హాల్ ప్రారంభోత్సవానికి సోమవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ల జిల్లా ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, కట్టంగూరు మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, నార్కట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్ పాల్గొన్నారు.



# శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి,సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారిని మహాచండి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం యువశక్తి యూత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్నీ పలువురు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువశక్తి ఉత్సవ కమిటీ దేవీ నవరాత్రుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.అన్నదాన కార్యక్రమాల్లో వేల సంఖ్యలో పాల్గొని కనకదుర్గమ్మ తల్లి ఆశీర్వాదాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు,బుర్ర పుల్లారెడ్డి, తెల్లబల్లి సొసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు,గద్దె రామారావు,కంటు నాగార్జున,బుర్ర వెంకన్న,పెద్ద గొల్ల వెంకన్న,పెద్ద గొల్ల సైదులు,బుర్ర నరేష్,బుర్ర పుల్లయ్య,బుర్ర నాగమల్లేశ్వరరావు,చిప్పల సుధాకర్,పగిడి రామారావు,ఆకారపు నరేందర్,యువశక్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు దైవభక్తి ని అలవర్చుకోవాలి.సుంకరి జనార్ధన్

**నాగారం సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి.**



ప్రతి ఒక్కరు దైవ భక్తిని అల్వర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ అన్నారు.శనివారం నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లె లో దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శిలపు లింగమల్లు పుష్ప ధంపతులు దుర్గ మాత కు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకొని దైవ చింతనని పెంపొందించుకోవాలి అని అన్నారు. దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలు అందరు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యలమకంటి సోమయ్య చిత్తలూరు వెంకన్న సోమన్న నాతి శ్రీనివాస్ మాధ స్వామి మల్లేష్ భద్రయ్య అంజయ్య శ్రీను యాకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 ఫలితాల్లో ఏ సి టి ఓ గా నియామకమైన సంపతి నరేష్

**నాగారం సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి.**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినటువంటి గ్రూప్ 2 ఫలితాల్లో నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నరేష్ కు ఏ సిటీవోగా నియామకం కావడం జరిగింది ఇతను అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించి పదవ తరగతి ఫణిగిరి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్ సూర్యాపేట ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ సూర్యాపేట మహర్షి కాలేజీలో పూర్తి చేసిచిన్నతనం నుండే చదువుపై ఆసక్తి పెంచుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో నిన్న వెలువడినటువంటి గ్రూప్ టు ఫలితాల్లో ఏ సిటీవోగా నియామకపోవడం జరిగింది ఇతని నియామకం పట్ల వారి తల్లిదండ్రులు బంధుమిత్రులు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు

# నేనున్నాను.... అధైర్య పడవద్దు

## రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**పాలకవీడు సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**



నేనున్నాను... అధైర్య పడవద్దని ఓ నిరుపేద కుటుంబానికి పాలకవీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ భరోసా కల్పించారు. తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన దీరావత్ శిరీష నేరేడుచర్ల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శిరీష కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇప్పటికే శక్తికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చూపారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తన వంతు ఆర్థిక సహకారంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహకారం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్ కు శిరీష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బెట్టే తండా గ్రామ శాఖ అధ్యక్షులు బండవత్ నాగేష్ నాయక్ బండవత్ శ్రీను మాలోతు శ్రీను బండవత్ కిషన్ మాలోతు నాగేశ్వరావు మాలోతు నాగు ధీరావత్ మంగ్య బండవత్ నాని డాక్టర్ సందీప్ మలోతు సందీప్ నాయక్ మలోతు ప్రసాద్ నాయక్ ధీరవత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ముచ్చటగా మూడోసారి...!

## మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి

**నూతన కమిటీ ఎన్నిక**







మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముచ్చటగా మూడోసారి గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణా చౌదరి(బాబి)లు ఎన్నికయ్యారు. ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో జరిగిన ఎన్నికల్లో మిగిలిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కేఎన్ఎమ్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ నిర్వహించిన ఈ ఎన్నికల్లో సుమారు 90 మంది సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గోళ్ళ రామ్ శేఖర్, సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారిగా గందె రాము, పాలకవర్గ సభ్యులుగా గౌరు శంకర్రావు, నీలా పాపారావు, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవరెడ్డి, రాయిని శ్రీనివాస్, కొమ్మన పట్టాభిరామ్, గుంటి గోపి, ఆతుకూరి గురునాథం లు ఎన్నికయ్యారు. కాగా ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయదశమి రోజు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్,వెంకటరమణ లు మాట్లాడుతూ మిల్లర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తామని,ఏలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందు ఉంటామన్నారు. రైతుల సంక్షేమం కోసం, మిర్యాలగూడ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రైస్ మిల్లర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు మిల్లర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మాజీ అధ్యక్షుడు బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీనివాస్,రైస్ మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలకేంద్రంలో ఆదివారం భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భముగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం భగత్ సింగ్ తన ప్రాణాలు లెక్కచేయకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉరికొయ్యలను ఎక్కడని, నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మారోజు నర్సింహా చారి, సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీనారాయణ,గుండెగాని నాగరాజు బాలగోని రాజు, బాలాగోని మచ్చ గిరి,దాసరి మాణికుమార్, కనబోయిన శివసాయి,ఆదిమూలం రమేష్,ఉప్పలయ్య, వెంకటేష్పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక చర్యలు ను ఉపేక్షించేది లేదు ..సి ఐ చరమందరాజు






**పాలక వీడు, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

సూర్యపేట కె.నరసింహ , ఐ పి ఎస్ సూచనల మేరకు హుజూర్ నగర్ సిఐ జి. చరమంద రాజు, ఎస్ ఐ పాలకవీడు రువ్వ కొటేశ్, ఎస్ ఐ నేరేడుచర్ల ఏ.రవీందర్, ఎస్ ఐ గరిడేపల్లి, సి హెచ్ నరేష్ లు పోలీసు ప్రజా బరోసా కార్యక్రమము లో బాగముగా ఆదివారం రోజు డెక్కన్ సిమెంట్ లేబర్ కాలనీ లో పోలీసు ప్రజా బరోసా కార్యక్రమము నిర్వహించనైనది. సి ఐ హుజూర్ నగర్ డెక్కన్ సిమెంట్ లేబర్ ల గురించి మాట్లాడుతు.... ప్రజలు చట్టాల గురించి అవగాహన కలిగిఉండాలని, పని చేసే వద్ద ఏదైనా సమస్య ఉన్న యెడల పోలీసు వారిని సంప్రదించాలని అవసరమయితే డయల్ 100 కు ఫోన్ చేసి తక్షణ న్యాయం పొందవచ్చని తెలిపినారు. ఎలాంటి మత్తు పదార్ధాలకు బానిస కావద్దని, ప్రజాశాంతి కి బంగం కలిగించే విదముగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన యెడల ఊపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపినారు.

# మిషన్ భగీరథ సొసైటీ అధ్యక్షుడిగా బొమ్మెల రామచందర్

**ఆలేరు సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్ట సబ్ డివిజన్ ఆర్ డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ వెల్ఫేర్ సొసైటీ సమావేశాన్ని ఆలేరు మిషన్ భగీరథ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సొసైటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మెల రామచందర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, తాగునీటి సేవలను మరింత మెరుగుపర్చే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. తనను ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షుడిగా మల్లయ్య, కోశాధికారిగా ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింహా, ముఖ్య సలహాదారులుగా కొలిజయ్య, బాలమణి, యాదలక్ష్మి, డివిజన్ కన్వీనర్లుగా బిక్షపతి, శ్రీను, సలహాదారులుగా బంగారయ్య, రాములు ఎన్నికైనట్లు ప్రకటించారు.

# మహా చండి అలంకారంలో అమ్మవారి దర్శనం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)

శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఆదివారం అమ్మవారు మహా చండి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయకాల పూజ మధ్యాహ్నం అర్చన అనంతరం సాయంత్రం పెండ్యాల శివన్నారాయణ మంజుల దంపతులచే రకరకాల పువ్వులతో పూల పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరిగిరి నాధుని నరసింహా చార్యులు మాట్లాడు తూ మహా చండీ అవతారం అత్యంత శక్తివంతమైనదని ఈ రూ పంలో అమ్మవారు అతి దారుణమైన దుర్మార్గులను సంహరించి ధర్మాన్ని స్థాపించారని మహా చండీ అనేది అన్ని దేవతల శక్తుల సమ్మేళనమని తెలియజేసారు. కార్యక్రమంలో పెద్దలు ఎంఎస్ఎన్ రాజు త్రిపురమల్ల అంజయ్య నూనె యాదగిరి తండు సైదారత్నం ముటుకుల విజయకుమార్ ఎర్ర మాధ సత్యనారాయణ అనేకమంది భక్తులు కనకదుర్గ సేవా సమాజం సభ్యులు శ్రీ అన్నమయ్య భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గౌడ సంఘానికి మంత్రి పొన్నం వరాల జల్లు

**భవన నిర్మాణానికి 50 లక్షలు అందిస్తానని హామీ**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వరాల జల్లు కురిపించాడు. పట్టణంలోని ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో మూడు కోట్ల రూపాయల అంతేనా తో నిర్మించనున్న



సర్దార్ సర్వాయి పాపన్న కౌండిన్య భవనం నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరారు. స్పందించిన మంత్రి తనవంతుగా 50 లక్షల రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చారు. దీనిపై గౌడ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోలగానే జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోలగాని వెంకటేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, చౌగాని వెంకన్న, యాదగిరి, గురుమూర్తి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీ చొరవతో...బాధిత కుటుంబానికి మేలు

## 25 వేల ఆర్థిక సహాయం చేసిన సినీ హీరో కృష్ణ సాయి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ):

అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో చేతిని కోల్పోయి ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి సహాయం అందించేందుకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు చూపిన చొరవతో ఆ కుటుంబానికి సినీ నటుడు చేతులు మీదుగా 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందింది. ఆదివారం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో సినిమా హీరో కృష్ణ సాయి బాధితుడు త్రిపురారం మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రెమడాల నరసింహ కుటుంబానికి 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. చెట్లను మిషన్లతో తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కోత మిషన్ తగిలి నరసింహ చెయ్యి పూర్తిగా కట్ అయిపోయింది. దీంతో నిరుపేద కుటుంబం ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సినీ నటుడు కృష్ణ సాయి కి విషయం తెలపడంతో స్పందించిన ఆయన సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ కుటుంబం కృష్ణసాయి కి, డిఎస్పి కి, త్రిపురారం ఎస్సై నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎస్సై వైప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్, వార్డు సభ్యుడు నర్సింగ్ నాగయ్య, తదితరులు ఉన్నారు.

# దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





భువనగిరి,సెప్టెంబర్ 28

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణ 10వ వార్డు,హౌసింగ్,బోర్డ్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రోత్సవాలు 6వ రోజు సందర్భంగా ఇలియాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి, మాజీ 10వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ,కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గత 14,సంవత్సరాల నుండి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కుల మతాలకు దుర్గ మాత శరన్నవరా,ఉత్సవాలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు,మాట్లాడుతూ భారతదేశంలో లౌకికతత్వానికి భిన్నత్వంలో ఏకత్వంలో సాంప్రదాయ పరిస్థితులను అనుసరించి,భువనగిరిలో కూడా దుర్గామాత వద్ద కులాలకు మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులు అన్న ప్రసాద దాతగా నిలవడమే చారిత్రాత్మక విషయం, అని ప్రజలందరూ కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శీలం క్రాంతి రెడ్డి,బింగి నరేష్,చిన్న సందీప్ రాజా మల్ల భరత్ వంశీ శ్రీకాంత్,శివ,తిలక్ సాయి అఖిల్, బిట్టు,మాటూరి బాలేశ్వర్,అమానత్ ఇమ్రాన్ ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):

ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో దండ్ల చందన-నరేష్ ల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి రిబ్బన్ కట్ చేశారు.ఎమ్మెల్యే బీర్ల లబ్దిదారులకు ఇచ్చిన మాట ప్రకారం పట్టుబట్టలు, యటాను అందజేశారు. నియోజకవర్గంలో త్వరితగతిన మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రెండో విడతలో మరికొంత నిరుపేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేంకటేశ్వర రాజ్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనుకున్నదొక్కటి...అయినది మరొక్కటి

## రిజర్వేషన్ల మార్పుతో నాయకుల ఆశలు గల్లంతు

## ఎంపీపీ పదవిని ఆశించిన వారంతా జడ్పిటిసి వైపు చూపు

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి) : మారిన రిజర్వేషన్లతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిషత్ ఎంపీపీ పదవిని ఆశించిన నాయకుల చూపంతా జడ్పిటిసి పదవి వైపు మళ్లినట్లుగా తెలుస్తుంది. రిజర్వేషన్ల మార్పు ల తో రాజకీయ నాయకులు తమ ఆశలు గల్లంతయినట్లుగా ఆందోళనలు చెందుతున్నారు. ఎన్నో నెలలుగా రాజకీయ పార్టీలు ప్రజలు ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు గట్టిగానే ముందుకు వచ్చినట్లు తెలుస్తుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పూర్తి చేసి ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహించడానికి సిద్ధమైంది. కానీ 42 శాతం రిజర్వేషన్లపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నా ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ముందుకు వెళ్లాలని ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లుగా తెలుస్తుంది. ప్రభుత్వం ప్రత్యేక జీవోతో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పిస్తూనే ఎన్నికలకు సిద్ధమై ముందుకు సాగుతున్నది. ఇప్పటివరకు పోటీ చేయాలనుకున్న రాజకీయ నాయకులు ప్రజలు ఊహించిన రిజర్వేషన్లు కాకుండా వారికి వ్యతిరేకమైన రిజర్వేషన్లు రావడంతో నాయకులు ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఐదేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేసి పదవులు పొందాలనుకున్న రాజకీయ నాయకుల ఆశలపై రిజర్వేషన్ల ప్రక్రియ నీళ్లు చల్లినట్లు అయింది. ఎన్నికల కమిషన్ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసేసరికి నాయకుల పరిస్థితి ఆందోళనకరంగా మారిపోయింది. ఎన్నికల రిజర్వేషన్లు "అనుకున్నదొక్కటి అయినది మరొకటి " అన్న సామెతగా రాజకీయ నాయకుల పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న స్థానాలలో రిజర్వేషన్లు మారిపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో నాయకులు కొట్టుమిట్టాడుతున్నారు. సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ పదవిని ఆశించిన వ్యక్తులు తమ సొంత ఎంపీటీసీ స్థానంలో పోటీ అనుకూలమైన రిజర్వేషన్ రాలేకపోయింది. దీనితో మరో గ్రామంలోని ఎంపీటీసీ స్థానం నుంచి పోటీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కానీ అక్కడ కూడా స్థానిక నాయకులు పదవులు ఆశిస్తూ ఉండడంతో తాము ఎక్కడి నుంచి పోటీ చేయాలో కూడా తెలియని పరిస్థితిలో రాజకీయ నాయకులు పడిపోయారు. ముఖ్యంగా ఎంపీపీ పదవులను ఆశించిన వ్యక్తులు తమ అనుకూలంగా అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో జనరల్ స్థానంగా మారిన జడ్పిటిసి స్థానంపై కన్ను వేసినట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో జెడ్పిటిసి పదవికి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరిగిపోయే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో జెడ్పిటిసి పదవిని ఆశిస్తున్న సంఖ్య పది మంది వరకు ఉన్నట్లుగా తెలుస్తుంది.

### సంస్థాన్ నారాయణపురం మండలంలో...

సంస్థాన్ నారాయణపురం మండలంలో ఇప్పటివరకు మండల పరిషత్ అధ్యక్ష పదవి, జెడ్ పి టి సి స్థానాలు జనరల్ గా మారిపోయాయి. ఈ పదవులకు ఎవరైనా పోటీపడే అవకాశం ఏర్పడింది. కానీ తమ స్వంత గ్రామంలో పోటీ చేసే ఎంపీటీసీ స్థానం రిజర్వేషన్ మారిపోవడంతో నాయకులు ఆశలు గల్లంతయిపోయాయి. బీసీ ఎస్సీ ఎస్టీ జనరల్ కేటగిరిల స్థానాలలో రిజర్వ్ అయిన స్థానాలలో పదవులు ఆశించిన నాయకులు పోటీ చేసే పరిస్థితులు లేకుండా పోయాయి. ఉదాహరణకు సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని ఒకటి, రెండు ఎంపీటీసీ స్థానాలు బీసీ మహిళకు ఎస్టీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. ఇప్పటివరకు ఎంపీపీ పదవిలో ఉన్న గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి ఎంపీటీసీ రెండు నుంచి గెలుపొంది ఎంపిపి పదవి నీ నిర్వహించారు. మరోసారి ఆ పదవిని ఆశించినా ఆస్థానం బీసీ మహిళకు రిజర్వేషన్ గా మారింది. జనరల్ స్థానంగా ఉన్న కంకణాలగూడెం ఎంపీటీసీ ప్రస్తుత రిజర్వేషన్లు ఎస్సీ జనరల్ గా మారింది. ఇక్కడ నుంచి గెలుపొందిన దోనూరు శ్రావణి జైపాల్ రెడ్డి మరోసారి ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ పదవిని చేపట్టాలని ఆశించింది. కానీ రిజర్వేషన్ మార్పు వల్ల అక్కడ పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. వీరిద్దరూ బి ఆర్ ఎస్ పార్టీలో గెలుపొంది ఎంపీపీ పదవి కోసం హోరా హోరీగా పోటీపడ్డారు. చివరకు అవిశ్వాసాల వరకు వెళ్లారు. కానీ ఈసారి వీరిద్దరికీ సొంత ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఇలా కొందరు నాయకుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లగా మరికొందరికి కొత్తగా పదవులు చేపట్టే అవకాశం లభిస్తుండడంతో వారిలో నూతన ఆశలు రేకెత్తిపోతున్నాయి. ఇలా ఎంపీపీ పదవులను ఆశించిన వారంతా ఇప్పుడు వారి చూపు జనరల్ స్థానంగా మారిన జడ్పిటిసి స్థానంపై పడినట్లుగా తెలుస్తుంది.

### గిరిజన తండాలను జనరల్ గా కేటాయించారు

మండలంలో పూర్తిస్థాయిలో గిరిజనులే ఉన్న పొర్లగడ్డ తండా, పలగట్టు తండాల ఎంపిటిసి స్థానాలను జనరల్ స్థానాలుగా కేటాయించడం తో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు స్థానాలలో గిరిజనులే ఓటర్లుగా ఉండడగా జనరల్ స్థానాలుగా మారిపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఓసి అభ్యర్థులు ఎంపీపీ పదవిని చేపట్టాలంటే ఈ రెండు స్థానాల నుంచి మాత్రమే పోటీ చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి.

# కాంగ్రెస్...ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 6 వేలకు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు వెంటనే పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నాలుగు మండలాల చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని ఈ సభకు వేలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎమ్ఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొన్న



మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలలో వికలాంగుల పెన్షన్ 6 వేలు మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి, వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాముకుంట్ల బసవయ్య, మండల ఇంచార్జి సందెల శ్రీనివాస్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఎరుపుల శివయ్య, ఇన్చార్జి మల్యాల మధు, టౌన్ అధ్యక్షులు లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి మాదిగ, సీనియర్ నాయకులు చెరుకు వెంకటేశం, మీసాల నరసింహ, కుక్క బిక్షపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో లో రాష్ట్రస్థాయికి ఎంపికైన అభ్యాస్ స్కూల్ విద్యార్థులు




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని అభ్యాస స్కూలుకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు.శనివారం నాడు నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి 69 వ, ఎస్ జి ఎఫ్ (2025-2026)ఉమ్మడి నల్గొండ జిల్లా తైక్వాండో సెలక్షన్స్ లో మిర్యాలగూడ అభ్యాస్ టెక్నో హై స్కూల్ నుండి కేశగోని నాగరోహిత్, పగిడి దీక్షిత్, ధీరావత్ యశ్వంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారు. విద్యార్థులను, కోచ్ ను ఆదివారం అభ్యాస్ టెక్నో హై స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి ,డైరెక్టర్ వంగాల పుష్పలత లు శాల్వాలతో సత్కరించారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారిని అభినందించారు.

# ఘనంగా వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం టి ఆర్ పి నాయకులు భారీ కేక్ కట్ చేసి వట్టే జానయ్య యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి రక్తదానం నిర్వహించారు.భగవంతుడు సంపూర్ణ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.టిఆర్ పి పార్టీని బహుజనులు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్,బొమ్మగాని సైదులు,ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు,మీర్ అక్బర్,చింతకాయల జానయ్య, సురేష్, బోళ్ల కరుణాకర్, మల్లేష్,కవిత, వట్యాల శేఖర్, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ జయంతి సందర్భంగా...! ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( ప్రజాజ్యోతి ):**

స్వాతంత్ర్య సమరయోధుడు,విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు.భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ జ్యోతి హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నూనూగు మీసాల వయసులోనే భగత్ సింగ్ ఉరికంబాన్ని ముద్దాడాడన్నారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి ప్రాణాలర్పించారన్నారు.భగత్ సింగ్ ఆశయాలు సాధించాలంటే సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.నేటి యువత చెడు దారిలో వెళ్ళకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక కార్యక్రమాలు చేయడంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు.భగత్ సింగ్ ఆశయ సాధనలో నేటి యువత భాగస్వాములు కావాలన్నారు.భగత్ సింగ్ కోరుకున్న స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి




చేయాలన్నారు.అలా చేసినప్పుడు భగత్ సింగ్ కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుంది అన్నారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందించారు. భవిష్యత్తు లో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్,డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడుజగన్,దామరచర్ల కార్యదర్శి వీరన్న రక్తదాన చేసిన వారిలో గోపి,అశోక్,అనిల్,జావిద్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పంచాయతీ కార్యదర్శి


**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసినటువంటి గ్రూప్-2 ఫలితాలలో భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నటువంటి కంచర్ల రాజశేఖర్ రెడ్డికి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సాధారణ పరిపాలన విభాగం, తెలంగాణ సచివాలయం) గా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు.

# డాక్టర్ గుంటి పిచ్చయ్య కు విశ్వజనని అభినయ శిల్పి అవార్డు

**మఠంపల్లి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి**




రాష్ట్రవ్యాప్తంగా వివిధ వేదికలపై ఎన్నో చారిత్రాత్మక పౌరాణిక చిత్రాలలో తన కళా ప్రతిభను ప్రదర్శించిన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలానికి చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్యను విశ్వ జననీ అభినయ శిల్పి అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఈ అవార్డు విశ్వజనని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ పిచ్చయ్య తెలిపారు.ఎందరో ప్రముఖులకే సినీ నటులచే ఎన్నో వేదికలపై తన కళా ప్రదర్శనను నిర్వహించి ప్రముఖులచే ప్రశంసలు అందుకున్న కళామూర్తి కళా సేవకుడు డాక్టర్ గుంటి పిచ్చయ్యను నవంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు యూనివర్శిటీలో జరుగు విశ్వజనని ప్రతిభ పురస్కారాలు సందర్భంగా డాక్టర్.గుంటి పిచ్చయ కు విశ్వజనని అభినయ శిల్పి అవార్డుతో సత్కరించనున్నట్లు,ప్రముఖ నటులు ప్రముఖ రాజకీయ నాయకులు సాహితీవేత్తలు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్టు గుంటి పిచ్చయ్య తెలిపారు.

# శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

## వైభవంగా కుంకుమ పూజ,భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం

**అనంతగిరి సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి:**





మండల కేంద్రంలో శ్రీ రఘునాథ ఆలయంలో దేవి శరన్నవరాత్రులు భాగంగా కమిటీ సభ్యులు రఘునాథ యూత్ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు తీర్థం వెంకటేష్ వారి చేత కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ వారు పూజకు సంబంధించిన సామాగ్రి అందిస్తూ మహిళలకు సహకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను శ్రీ రఘునాథ యూత్ కి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రతిరోజు రాత్రి బతుకమ్మ పండుగ కార్యక్రమం నిర్వహిస్తూ, దానిలో భాగంగా కోలాటం నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం శ్రీ రఘునాథ యూత్ ఆధ్వర్యంలో భక్తులందరికీ ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి దాతలుగా బండి నరేష్, గోపి లు గా ఉన్నారు.దాతలకు ప్రత్యేకంగా గ్రామ పెద్దల చేత కమిటీ సభ్యులు శాలువాలు కప్పి చిరు సన్మానం నిర్వహించారు. ఆ దేవి కృపలు ప్రతి ఒక్కరిపై కలుగాలని సుఖవంతమైన జీవితాన్ని గడపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కొండపల్లి వాసు, డేగ కొండయ్య, మండల నాయకులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో మహిళల భక్తులు పాల్గొన్నారు.

# దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా అన్నదాన కార్యక్రమం

**అన్నదాత కునూరు మాధవి సాయికుమార్ దంపతులు**

**రామన్నపేట సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బొంగారం గ్రామంలో రాఘవేంద్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనూరు మాధవి సాయికుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ డీ. నాగరాజు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,



# ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు

## మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి , నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

రాక్ హిల్స్ కాలనీలో పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహ అభిషేక ఉత్సవంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ జగదీశ్ రెడ్డి మరియు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల రమాదేవి,భూపాల్ రెడ్డి దంపతులు పాల్గొని. అమ్మావారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి,తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాన్ని, వారికి అందించి ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్,సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, గోన రవీందర్రావు, కొండూరు సత్యనారాయణ, యాట జయప్రద రెడ్డి,నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి అయిత గోని యాదయ్య దండేపల్లి సత్తయ్య, కొప్పోలు విమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు దిక్సూచి భారత ప్రధాని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాచం వెంకటేశ్వర్లు

**రామన్నపేట సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**

ఇటీవల వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు దివ్యాంగుల నాయకుడు డాక్టర్ ఎన్ అశోక్ . రాజకీయ రంగంలో దివ్యాంగుల పాత్ర అనే అంశంపై పరిశోధన చేయడం గొప్ప విషయం అని. ఇటీవలే డాక్టర్ అశోక్ గవర్నర్ తో పిహెచ్డి కాన్వకేషన్ అందుకని సమాజానికి ఆదర్శంగా నించాడని తెలుసుకున్న కాచం తను స్వయంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా వెల్లంకి గ్రామానికి వచ్చి దివ్యాంగుల ఆర్థిక పరిస్థితులు వివిధ అంశాలపై చర్చించాడు భారతీయ జనతా పార్టీ దివ్యాంగులకు ఎప్పటికైనా అండగా ఉంటుందని. ప్రతి ఒక్కరు దివ్యాంగులను అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని. కోరడం జరిగింది డాక్టర్.అశోక్ ఏర్పాటు చేసిన బుద్ధ అంబేద్కర్ గ్రంథాలయాన్ని సందర్శించి. అశోక్ ప్రశంసించారు. సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న విధానాన్ని సమాజం మరువదని. డాక్టర్ అశోక్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. డాక్టర్.అశోక్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి దివ్యాంగులను అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడని వారికోసం అహర్నిశలు కృషి చేశారని. భారతీయ దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారాలు పద్మశ్రీలతో దివ్యాంగులకు ఇచ్చి దివ్యాంగులను పావనం చేశారని.అంత గొప్పగా ప్రధాని దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేశాడని. భారతదేశంలోని దివ్యాంగులను చిన్న చూపు చూడొద్దని వారిని దేవతల రూపంలో చూడాలని వికలాంగులను దివ్యాంగులంగా మార్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో పి హెచ్ డి లో చేరిన ప్రతి దివ్యాంగ విద్యార్థికి ఫెలోషిప్ అందించి పరిశోధన విద్యార్థులందరిని గొప్ప స్థానంలో నిలబెట్టిన ప్రధానమంత్రి గారిని గుండెల్లో పెట్టుకొని గౌరవంగా దివ్యాంగులు పూజిస్తున్నారని తెలిపారు గత వారం రోజుల క్రితం లేఖ రాసి కృతజ్ఞతలు తెలిపారని డాక్టర్అశోక్ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ మొగలయ్య.దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైల నరసింహ. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు షాగ చంద్రశేఖర్ రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ. జిల్లా కార్యదర్శి వనం అంజయ్య. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండ మాధవరెడ్డి



మండల బిజెపి అధ్యక్షుడు నకరికంటి మహేష్. చెరుపెల్లి శ్రావణ్. మొగిలి రమేష్. గూడెల్లి దామోదర్. గంజి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల**

**మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి**

**5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన**

**దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు**

**పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ ఛైర్మన్**

**అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా**

**హైదరాబాద్,**

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది.2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది.ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లా డుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితా లు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

# జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం..

**ఇంటింటికీ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం**

**కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు బదులుగా 'బాకీ కార్డులు' పంపిణీ**

**ఇంటింటికీ తిరిగి కార్డులు పంచుతున్న కేటీఆర్**

**నెరవేర్చని హామీలతో ప్రజలకు కాంగ్రెస్ బాకీపడిందని విమర్శ**

**ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు**

**ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో ఫైర్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పంపిణీ చేసిన 'గ్యారెంటీ కార్డుల'కు బదులుగా.. ఇప్పుడు బీఆర్ఎస్ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ తిరిగి ఈ కార్డులను పంపిణీ చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట, సమతా కాలనీలలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఇతర నేతలతో కలిసి కేటీఆర్ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తుచేసేందుకే ఈ ప్రచారం చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను 700 రోజులు గడిచినా కాంగ్రెస్ పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. "మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న పథకం కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 55,000 బాకీ పడింది. అలాగే, వృద్ధులకు రూ. 4,000 పింఛను పథకం కింద ఒక్కొక్కరికి రూ. 44,000 అప్పు ఉంది. ఈ అప్పులన్నింటినీ గుర్తు చేయడానికే ఈ బాకీ కార్డుల ఉద్యమం" అని వివరించారు.పర్యటనలో భాగంగా స్థానికులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# కరూర్ తొక్కిసలాట: 40కి చేరిన మృతుల సంఖ్య..

**హైదరాబాద్,**

తమిళనాడులో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన రాజకీయ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన తీవ్ర రాజకీయ, న్యాయపరమైన మలుపు తీసుకుంది. 40 మంది ప్రాణాలు బలిగొన్న ఈ విషాదంపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించాలని కోరుతూ స్వయంగా విజయ్ పార్టీయే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం.ఈ ఘటనపై తమ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం మధ్యాహ్నం 2:15 గం టలకు మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అత్యవసరంగా విచారి ంచనుందని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.టి.ఆర్. నిర్మల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జస్టిస్ ఎం. దండపాణి నివాసంలో తమ న్యాయవాదుల బృందం అత్యవసరంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన వివరించారు. జనసందోహం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లలో జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర విచారణ అవసరమని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.